# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 30 । మార్చి । 2025 । పేజీలు : 20


## మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

రంజాన్ చాలా గొప్ప పండుగ

ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు

రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

8 లో






# దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

### దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ

### రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం. మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతంలో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజంతో తమ జీవితాన్ని కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాల్లో 5% రిజర్వేషన్ అలాగే ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ అందించే దిశగా ప్రభుత్వం అడుగేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దివ్యాౕగుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యాౕగులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలను వివియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యాౕగుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించౌదుకు గతంలో జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. జనవరిలో ములుగులో కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాల లబ్ధిదారులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని, కాగా ఈ రోజు ఏటూరునాగారం గిరిజన భవన్ లో గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడ సహాయ ఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 297 మంది లబ్ధిదారులకు గాను సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే 525



ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యాౕగులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు మొదలగునవి, అలింకో సంస్థ - హైదరాబాద్ వారి సహకారం తో 'సామాజిక అధికారితా శివిర్' లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందచేశారు. అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యాంగులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్ డి ఓ వెంకటేష్, ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఈ పి ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా మండల స్థాయి నాయకులు పూజరి మాణిక్యం, భాస్కర్, వివిధ సెక్టార్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డి డబ్ల్యు ఓకార్యాలయ సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ఆర్ఓ గణేష్, డిహెచ్ఎడబ్ల్యూ. డీఎంసీ రమాదేవి, వివిధ అనుబంధ విభాగాలైన సఖి (ఓ ఎస్ సి), డిహెచ్ఈడబ్ల్యూ ల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి, లబ్ధిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.





## తోపనపల్లి పాఠశాలలో ఉగాది వేడుకలు



నెక్కొండ, మార్చి 29: తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించేలా నెక్కొండ మండలం తోపనపల్లి విశ్వ జ్యోతి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉగాది వేడుకలు శనివారం ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తెలియజేఎలా ఉగాది ఉత్సవాల్లో ఉగాది పచ్చడి, షడ్రుచుల విశిష్టతను పరిచయం చేశారు.ఈ ఉత్సవాలలో ప్రధానోపాధ్యాయుడు బండారు మురళీకృష్ణ ,ఉపాధ్యాయులు కోతి సంపత్, జనగాం వసుమతి ,జ్యోతి సుమ రేష్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షురాలు తోట పద్మ

టేకుమట్ల మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షురాలు తోట పద్మ ఆధ్వర్యంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షురాలు తోట పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్ అందరికి క్వింటాకు 300 రూపాయల కమిషన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విస్మరించారని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు తోట పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ సి ఐ గోదాముల నుంచి రేషన్ షాపులకు వచ్చే బియ్యం బస్తాలో ఎలాంటి తరుగు లేకుండా గన్ని సంచి బరువుతో ఆయా రేషన్ షాపులకు పంపిణీ చేయాలని, ప్రతి డీలర్ కు నెలకు 5000 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని తాసిల్దార్ కే విజయలక్ష్మి కి ఇచ్చిన వినతి పత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రేషన్ డీలర్ల సంఘం మండల



అధ్యక్షురాలు తోట పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నేరెళ్ల స్వప్న రామకృష్ణ, ఆనందపు లావణ్య రాజేందర్, సుంకర ప్రసన్నా రాణి శ్రీనివాసరావు, నన్నపు శంకరమ్మ, నాగుల స్వరూప, వంగ సరిత, కాసర్ల సరళ, గురజాల సుజాత మలహాలరావు, కొండ్ర రవి, జంగపెల్లి శారద రాయమల్లు, ఆకునూరి ఓదేలు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వన్ టైం సెటిల్మెంట్ స్కీం సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే

### నేడు, రేపు సెలవురోజుల్లో కూడా

### సిటిజన్ సర్వీసు సెంటర్,మీసేవాకేంద్రాలు పని చేస్తాయి

### బంపర్ ఆఫర్ స్కీమ్కు గడువు నేడు, రేపు మాత్రమే



వరంగల్ టౌన్, మార్చి 29, మేజర్ న్యూస్ సూర్య: వన్ టైం సెటిల్మెంట్ గడువు ఈ నెల 31 తో ముగిస్తున్నందున నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో కోరారు. ఓ టి ఎస్ గడువు మార్చి 31 సోమవారం తో ముగుస్తున్నందున నేడు, రేపు (మార్చి 30, 31 తేదీలు)రెండు రోజులుసెలవుదినాలు ఉన్నప్పటికి సిటిజన్ సర్వీసు సెంటర్, మీసేవా కేంద్రాలుపని చేస్తాయని, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా అధిక మొత్తం బకాయిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని 2024-25వరకు గల పాత బకాయిలు, బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని అన్నారు.నగర ప్రజలుఈ బంపర్ ఆఫర్ను సద్వినియోగం చేసుకోని వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు గాని లేదా సిటిజన్ సర్వీసు సెంటర్, కార్యాలయ ఆన్లైన్ కౌంటర్ల ద్వారా, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా గాని లేదా మీసేవ కేంద్రాల ద్వారా, మై జిడబ్ల్యూఎంసీ మొబైల్ యాప్ ద్వారా లేదా https://gwmc.gov.in/ cdmataxen quiry.aspx ద్వారా పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

### కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలో

# సహకార గోదాం నిర్మించాలి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



గణపురం రూరల్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినిధికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మాచారి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### నేడే సాయిబాబా దేవాలయంలో ఉగాది వేడుకలు

ఏటూరునాగారం. మార్చి 29: ఉగాది పండుగ ను పురస్కరించుకొని ఈ నెల 30వ తేదిన ఏటూరునాగారం మండల కేంద్రం లోని శ్రీ సాయిబాబా దేవాలయం లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం నిత్య పూజాలతో ప్రారభం అయి సాయంత్రం పంచాంగ శ్రవణం తో ఉగాది వేడుకలు ముగుస్తాయి అన్నారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరాన్ని పురస్కరించు కొని సాయిబాబా మందిరం లో సాయంత్రం 7గంటలకు దేవాలయ అర్చకులు ఎల్లా ప్రగడ భాను ప్రకాష్ శర్మ చే పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలని కోరారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి బచ్చు సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరి వెంకటరావు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రేమ్ చందర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 29,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కోర్టులో 2025 - 26 సంవత్సరానికి బార్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ద్విముఖ పోటీలో ప్రెసిడెంట్ గా ఏ ప్రేమ్ చందర్, జనరల్ సెక్రటరీగా జే సిద్ధార్థ, ట్రెజరర్ గా డి చిన్న మహేందర్, వైస్ ప్రెసిడెంట్ కే సురేష్, జాయింట్ సెక్రెటరీగా వి హరికృష్ణ, లైబ్రరీ సెక్రెటరీగా కె దర్గయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కె మున్నా,ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా కే మౌనిక, జి సునీత,బి భాస్కర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు జి కమల్ కుమార్ తెలిపారు. వీరిని బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డుకు నేటి నుంచి మూడు రోజులు సెలవు

### మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, మార్చి29 ,మేజర్ న్యూస్(సూర్య): ఉగాది పండుగ రంజాన్ పండుగ సందర్భంగా వ్యవసాయ మార్కెట్యార్డుకు నేటి నుంచి మూడు రోజులు సెలవులంటాయని మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ శనివారం తెలిపారు.30 ఆదివారం ఉగాది పండుగ అలాగే వారంతపు సెలవు,31 సోమవారం రంజాన్ పండుగ ప్రభుత్వ సెలవు,ఏప్రిల్ 1 మంగళవారం రంజాన్ మరుసటి రోజు ప్రభుత్వ సెలవుఉంటుందని వివరించారు.ఏప్రిల్ 2 బుధవారం రోజున మార్కెట్ యార్డు పున:ప్రారంభమవుతుందన్నారు.కావున రైతులు 2 వ తేదీన తమ వ్యవసాయ ఉత్పత్తులను(సరుకులను) మార్కెట్ కు తీసుకురావాలని తెలియజేసారు.

## వనదేవతల సన్నిధిలో అన్నదానం



తాడ్వాయి మర్చి 29మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతల సన్నిధిలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు ఎనగంటి సంజయ్ గౌడ్ నార్లాపూర్ కు చెందిన 24వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం తరలివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. మొదట వారికి గద్దెలపై ఆదివాసి సాంప్రదాయ రీతిలో దేవతలకు కుంకుమ, బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతల సన్నిధిలోగల భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనిల్ రెడ్డి వటేపల్లి,గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు



ఏటూరు నాగారం. మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని 2,వార్డుకు చెందిన పెద్దబోయిన ముత్తయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది తెలుసుకున్న ములుగు జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహారావు శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి ముత్తయ్య పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి , తాడూరి రఘు, కాకులమర్రి ప్రదీప్ రావు , బాస పుల్లయ్య, భాస్కర్ , గండేపెల్లి నర్సయ్య, పెద్ద బోయిన శ్రీను, వావిలాల ముత్తయ్య, దడిగల లక్ష్మణ్, వావిలాల కిషోర్, యశ్వంత్ రాఖీ, తదితరులు పాల్గొనడం జరిగింది

## లింగాల -గుండాల రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలి

### ములుగు జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి



తాడ్వాయి మర్చి 29మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పసర నుండి గుండాల వెళ్లే ప్రధాన రహదారి ఏడు కిలోమీటర్లు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం లింగాల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పసర నుండి లింగాల వరకు 27 కిలోమీటర్లు రోడ్డు నిర్మించాల్సి ఉండగా 20 కిలోమీటర్లు రోడ్డు పూర్తి చేసి 7 కి.మీ అసంపూర్తిగా ఉండటం వల్ల రోడ్లపై టూ వీలర్స్ గాని వెహికల్స్ పోవడానికి ఇబ్బందిగా ఉన్నదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ 20 కిలోమీటర్ల డబ్బులే రాలేదని ఏడు కిలోమీటర్లు నేను చేయలేనని సమాధానం చెబుతున్నాడు ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని లింగాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే ట్యాంకర్ ద్వారా మంచి నీరు సప్లై చేయాలని రోడ్లు, మంచినీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఓకే నాగేశ్వరరావు,ఇక ప్రభాకర్,పాయం నారాయణ, పెనక ఉపేంద్ర, కోరం సారయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించండి



## నగర మేయర్ గుండు సుధారాణి

## ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబెట్ సువర్ణ ఆవకాశం

## కేవలం 2 రోజులు మాత్రమే

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నిర్వహణ తీరు పరిశీల

వరంగల్ టౌన్, మార్చు 29, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 30, 31 తేదీల్లో సెలవులు ఉన్నప్పటికీ బల్దియా పరిధిలో ఏర్పాటుచేసిన 10 ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లు, పనిచేస్తాయని, ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రిబెట్ తో కేవలం 2 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ సువర్ణ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెలవు రోజుల్లో కూడా హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లింపు లుప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని మేయర్ కోరారు.భూమి క్రమబద్ధీకరణ కోసం పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వారి సమస్యల నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో లో టౌన్ ప్లానింగ్ అధికారుల తో ఏర్పాటు చేసిన కౌంటర్ లను శనివారం మేయర్ ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఆన్ లైన్ లో మార్కెట్ విలువ ల్లో తేడాలు ఫీజు జనరేషన్ తదితర



సమస్యలుంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే సిజీజీ వారిని సంప్రదించి నివృత్తి చేయాలని అన్నారు.అనంతరం. సిటీ ప్లానర్ నిర్వహణ విధానాన్ని మేయర్ కు తెలియజేస్తూ సుమారు 40 మంది సిబ్బంది దరఖాస్తులు స్వీకరణ సమస్యల పరిష్కారం చేస్తున్నారని ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి ఎల్ ఆర్ ఎస్ లో ఏర్పడ్డ అనుమానాలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి లు రజిత, ఏర్షాద్, శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడి లోని షడ్రుచుల సమ్మేళనం తో ఉగాది పచ్చడి లా చేదు, తీపి, వగరు కారం,పులుపు,ఉప్పు అనే షడ్ రుచులు లా జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ విజయ పదం లోకి సాగాలని ఆశిస్తూ తెలుగు నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపించాలను కోరారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు

## గ్లోబల్ ఐకాన్ అవార్డ్ అందుకున్న మహేష్

జఫర్ గడ్, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి బైరపాక మహేష్ గ్లోబల్ ఐకాన్ అవార్డ్ ను అనుకున్నారు. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ , హైదరాబాద్ బి. ఎం. బిర్లా సైన్స్ మ్యూజియం లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాలలో విద్య, వైద్య కళా సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశారు, గ్లోబల్ ఐకాన్ అవార్డు 2025 ప్రధానోత్సవం చేయడం జరుగుతుంది. బైరపాక మహేష్ సమాజంలో జర్నలిస్టుగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి గ్లోబల్ ఐకాన్ అవారడ్స్ లను అందజేస్తున్నారు. శనివారం హైదరాబాద్ లో బి. ఎం బిర్లా సైన్స్ మ్యూజియం లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ శిరీష రెడ్డి చేతులమీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా బైరపాక మహేష్ ను హిమ్మత్ నగర్ గ్రామ ప్రజలు అభినందించారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్



కాటారం, మార్చి 29 ,మేజర్ సూర్య న్యూస్: మండలం లో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలానికి కేటాయించాలని కాటారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్. తెలిపారు. శనివారం కాటారం లో రంజిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పేరుతో అధికారం లోకి వచ్చిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో జర్నలిస్ట్ లకు ఇళ్ల పట్టాలు ఇస్తానుని మాట ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత జర్నలిస్ట్ లను మరిచిపోయిందని ఆరోపించారు. జర్నలిస్టందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షం లో జర్నలిస్ట్ లకు మద్దతుగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేస్తామని ప్రకటన లో తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ ఓరంగంటి శేఖర్ గౌడ్, వెల్లంపల్లి మాజీ సర్పంచ్, ఉమ్మడి చిట్యాల మండలం మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఓరంగంటి సదాకర్ గౌడ్ తల్లి ఓరంగంటి భూలోకమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ వారి కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధర్యం కల్పించారు. మృతురాలు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ మండల నాయకులు కోరే చందు, కుందనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రవి,మాడుగుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి ప్రభుత్వం

**భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలి**

**అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిది**

**గ్రామగ్రామాన జై బాపు, జై భీమ్,**

**జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలి**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి**

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 29 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఇంఛార్జి కైలేష్ నేత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని, అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు. జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి సీతక్క అన్నారు.కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క ఇంఛార్జి కైలేశ్ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, బ్లాక్, మండల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ రాయితీ ని సద్వినియోగం చేసుకోండి



**ప్రాపర్టీ టాక్స్ వసూళ్లు వేగవంతం కావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, మార్చి 29, మేజర్ న్యూస్ సూర్య: 25 శాతం రాయితీ ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పైన, ప్రాపర్టీ టాక్స్ వసూలు పైన మున్సిపల్ అధికారులతో సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము కట్టారు , పన్ను వసూళ్లు ఎంత మేరకు జరిగాయి అని మున్సిపల్ అధికారు లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎల్ఆర్ఎస్రాయితీ ని వినియోగించు కునేలా దరఖాస్తు దారులకు ఫోన్ చేసి మరోసారి అవగాహన కల్పించాలన్నారు .అలాగే పన్ను వసూల్లో పురోగతి ఉండాలన్నారు .సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్



రాములు,టి పి ఓ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



**ఐటిడిఏ సిబ్బందికి నివాస**

**గృహాలు ప్రారంభించిన మంత్రి సీతక్క**

ఏటూరు నాగారం. మార్చి 29మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగరంలో శిథిలావస్థలో ఉన్న ఐటీడీఏ సిబ్బంది నివాస గృహాలు శనివారం రోజున సుమారు 124 లక్షలతో రిపేర్ చేసిన 40 క్వార్టర్స్ లను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఎస్ ఓ రాజ్ కుమార్, ఐటిడిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు పోరిక బలరాం నాయక్ ఇఫ్తార్ విందు

ఇనుగుర్తి, మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని మస్జిద్-ఏ-అక్సా లో రంజాన్ మాసం ముగుస్తున్న సందర్భంగా శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సూచన మేరకు మండల కాంగ్రెస్ నాయకులు తాజుద్దీన్ ఖాన్, జాటోత్ రాంజీ నాయక్, కొట్టం మహేందర్, కొట్టం చరణ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొలిసాబ్ అబ్దుల్ రహమాన్, నాయిబ్ సదర్ అమీర్, యాకూబ్ పాషా,జలీల్,సలీం,ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



దామెర సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని కొగిల్వాయి గ్రామ శివారులో శనివారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోతుండగా వెంటనే అతడిని పట్టుకొనివిచారించగా ,జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన యార రవికుమార్ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లుగా ఒప్పుకోవడం తో అతడిపై కేసు నమోదు చేసిఇసుక ట్రాక్టర్ తో పాటు రవికుమార్ ను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ ఐ కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోటం శ్రీనివాస్



స్టేషన్ ఘనపూర్, మార్చి 29,మేజర్ న్యూస్ (సూర్య):తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోటం శ్రీనివాస్ అన్నారు.తెలుగు దేశం పార్టి 43 వఆవిర్భావ దినోత్సం సందర్భంగా శనివారం హైదరాబాదులోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మోటం శ్రీనివాస్ పూలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టి 43 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో టిడిపికి పూర్వవైభవం రానున్నదని పేర్కొన్నారు.

# ఇంకా కష్టపడి జిల్లాకు మంచి పేరు తేవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 29 మేజర్ న్యూస్: క్రీడాకారులు ఇంకా కష్టపడి జిల్లాకు మంచి పేరు తేవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల ను ఎమ్మెల్యే శనివారం ఘనంగా సన్మానించారు.ఢిల్లీ లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో పాల్గొన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి,సి హెచ్ ఆనంద్ అదేవిధంగా జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్ గా ఎంపికై జాతీయ స్థాయి లో కోచింగ్ శిక్షణ ఇచ్చిన మమత ఫిజికల్ డైరెక్టర్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తదితరులు పాల్గొన్నారు.







## అమావాస్య పర్వదినం సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు



గణపురం,రూరల్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.





## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి

ఏటూరు నాగారం. మార్చి 29మేజర్ న్యూస్. సూర్య: ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం పాఠశాల శనివారం నాడు జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ. ఐ.)కంప్యూటర్ ల్యాబ్ ను ములుగు జిల్లా విద్యా శాఖాధికారి జి. పాణిణి ఏటూరునాగారం మండల విద్యా శాఖాధికారి కొయ్యడ మల్లయ్య తో కలిసి రిబ్బన్ కట్ చేసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ ల్యాబ్ 3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు చదువులో వెనుకబడిన వారికి ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంను ప్రభుత్వ బడి పిల్లలు వినియోగించుకోవాలని డి ఈ ఓ జి. పానిని తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రాధమిక పాఠశాల హెడ్ మాస్టర్ పి. నటరాజ్ మాట్లాడుతూ ఎంపీపీస్ రామన్న గూడెం పాఠశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు. ఉపాధ్యాయులు విజయ్ , ప్రవళిక,వెంకట్, కవితలు ఏ .ఐ.ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు, విద్యార్థులు ఉత్సాహంగా నేర్చుకున్నారు .



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం





## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రామగుండాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన

కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం కొత్తపల్లిగోరి మండలం రామగుండాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అన్నారు. ఇంటి స్థలం ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, పలువురు మండల అధికారులు, జిల్లా, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థలో మార్పుల వల్లే వృద్ధాశ్రమాలు

## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

వరంగల్ లీగల్: మార్చి 29:మేజర్ న్యూస్ (సూర్య) కుటుంబ వ్యవస్థలో మార్పుల కారణంగానే వృద్ధాశ్రమాలు ఏర్పడ్డాయని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ వి బి నిర్మల గీతాంబ అన్నారు. తిమ్మాపూర్ లోనిసాయి ఓల్ ఏజ్ హోమ్,ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి నిర్మల గీతాంబా మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఏర్పడడానికి ప్రధానంగా కుటుంబ వ్యవస్థలో మార్పులు రావడమే అని,ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నుండి చిన్న కుటుంబాలు ఏర్పడడం వలన తల్లిదండ్రుల బాధ్యతలు కొందరు సక్రమంగా నిర్వహించలేని సందర్భముగా ఈ వృద్ధాశ్రమాలు (ఓల్ ఏజ్ హోములు) వచ్చాయన్నారు. ఓల్ ఏజ్ హొములలో నివసించే వారికి వివిధ రకములైన మానసిక , ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ఆశ్రమ నిర్వాహకులు వృద్ధుల అవసరాల నిమిత్తము వైద్య పరీక్షలు చేయిస్తూ, వారిని వైద్యుల ద్వారా మానసికంగా సిద్ధం చేయాలని రోగాలకు తగిన చికిత్సలు అందించాలన్నారు.ఎవరైనా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినట్లయితే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేసినట్ల యితే వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి తగిన న్యాయం చేస్తామని, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సమాజంలోని సమస్యల పరిష్కార మార్గము




చూపుతామన్నారు. ఎక్కువ మంది రక్తహీనత, మానసిక, సాంఘిక, ఆర్థిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా వృద్ధులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, అందుకే రక్తహీనత సమస్యలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు మొదలగునవి వ్యాప్తి చెందుతున్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ తన ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక బాధ్యతతో జీవించాలని, స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సేవలను విస్తృతం చేయాలన్నారు. అనంతరంవరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలలో, మండలాలలో, పట్టణ ప్రాంతంలోని ఆరోగ్య సమస్యాత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి, వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 44 మంది పురుషులు, 42 మంది స్త్రీలు, 44 ల్యాబ్ పరీక్షలు మొత్తము 86 మందికి ఉచితంగా రక్త , కంటి , ఈసీజీ పరీక్షలు చేసి, వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ గారు, వరంగల్ డిప్యూటీ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ సాయి ప్రియ, మెడికవర్ డాక్టర్ పూర్ణచందర్ రెడ్డి, వృద్ధా ఆశ్రమ నిర్వాహకులు లావణ్య, లక్ష్మీనారాయణ సీఐ రమేష్, ఎస్సైలు టి శ్రీకాంత్ ,ఎన్ కృష్ణవేణి , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సాయి ఓల్ ఏజ్ హోమ్, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమ సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## మంత్రి సీతక్కచేఅయ్యప్ప విగ్రహా ప్రతిష్ట మహోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఏటూర్ నాగారం మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క )ఏప్రిల్ 16వ తేదీ బుధవారం రోజున ఉదయం 11 గంటల 8 నిమిషములకు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మించినశ్రీ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ వాల్ పోస్టర్ ను శనివారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సీతక్కకు అయ్యప్ప గర్భాలయం ముందు మండపం స్లాబ్ నిర్మాణం సుమారు 6లక్షల రూపాయలు పని పెండింగ్ ఉందని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సీతక్క మండపం స్లాబ్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టి ప్రతిష్ట కార్యక్రమం వరకు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్లవెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ అల్లి శ్రీనివాస్ గురు స్వామి బోడసత్యం సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మధు స్వామిఅర్జున్ స్వామి వెలగందుల మాధవ్ ,అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రివర్గ విస్తరణలో దొంతికి చోటివ్వాలి

### యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నెక్కొండ ,మార్చి29 మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాత రెడ్డికి అవకాశం కల్పించాలని నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌడ ప్రవీణ్ కుమార్ కోరారు. నెక్కొండలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల అభీష్టాన్ని గౌరవించాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్కరికి కూడా చోటు కల్పించలేదనీ , సామాన్యుల గుండెల్లో నిలిచిన మాధవ రెడ్డి 2014 ఎన్నికలలో చివరి క్షణాల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఇవ్వనప్పటికీ నర్సంపేట స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొంది ఆనాడు అధికారంలో ఉన్న పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ అధికార పార్టీకి తలవంచకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల కోరిక మేరకు కాంగ్రెస్ లోనే కొనసాగాలని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో బలాన్ని కోల్పోతున్నప్పటికి అవేమీ పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరిన ఘనత మాధవ రెడ్డి దేనని అన్నారు.నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తూ వస్తున్న 2018 ఎన్నికలలో స్వల్ప ఓట్లతో ఓటమి పొంది 2023 ఎన్నికల్లో మళ్లీ విజయం పొంది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకున్న తరుణంలో ఈసారి దొంతికి తప్పకుండా రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారని ఆశిసస్తున్నమన్నారు. కష్టపడ్డ వారికే అవకాశం అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా తెలంగాణకు విచ్చేసిన మీనాక్షి నటరాజన్ కూడా కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికే మొదటి ప్రాధాన్యం అనడం చూస్తే అంకిత భావంతో పార్టీ కోసం శ్రమించే కాంగ్రెస్ వాదులకు ఓ ధైర్యం వస్తున్నదన్నారు. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రివర్గ కూర్పు జరగాలని విజ్ఞప్తి చేశారు.

# మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ**

**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి**

**రంజాన్ చాలా గొప్ప పండుగ**

**ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు**

**రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**





వరంగల్, మార్చి 29, మేజర్ న్యూస్ సూర్య: మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, తదితరులు పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి మంత్రి కొండ సురేఖ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం






చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలురోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ ఖాన్, కావేటి కవిత, సునీల్ జోషి, పోశాల పద్మ, మరిపల్ల రవి, చింతాకుల అనిల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**

తొర్రూర్ మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య) : రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారంతొర్రురు పట్టణంలోని మజీద్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రతకు, సహనానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అన్నారు. ఈ నెలలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలతో తమ ఆత్మశుద్ధిని పెంపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగానే ఈ మాసాన్ని ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు సమాజంలో సామాజిక ఐక్యతకు మార్గం మతసామరస్యానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సర్వ మతాల, సారం దేవుడు ఒక్కడే, అని తెలుపుతుందని,మతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి, కలిసికట్టుగా ఉంటూ దేశ అభివృద్ధికి తోడ్పాటున అందించాలన్నారు. ఈ పండుగను, భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమస్త లోకం ఉండాలని, వారు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని మతాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, నియోజకవర్గంలో ఎవ్వరికి సమస్యలు వచ్చిన పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు., ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు..ఈ పండగ శుభ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మతపెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

**రైతుల సౌకర్యార్థమే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు**

**సెంటర్ ద్వారా అన్ని సౌకర్యాలు పొందాలి**

**త్వరలో గణప సముద్రం సరస్సు కాలువలకు లైనింగ్ పనులు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు**



గణపురం,రూరల్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య:ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతుల సౌకర్యార్థమే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు గణపురం సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీలో ఏర్పాటుచేసిన సి ఎస్ సి కామన్ సర్వీస్ సెంటర్ ను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సెంటర్ ద్వారా అన్ని సౌకర్యాలు పొందాలని ఈ 2025 సంవత్సరాల్ని సహకార సంస్థలుగా ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. సహకార వ్యవస్థ ఇటు ప్రజలు కానీ రైతులని గాని వాళ్ళ జనజీవనానికి భంగం కలగకుండా అభివృద్ధి ఆగిపోకుండా తోడ్పాటు అందించడం వల్ల ఈ సహకార సంస్థల కృషిని 2020 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి సహకార సంస్థలు ప్రకటించడం జరిగిందనిసహకార సంఘాలకు గౌడ సహకార సంఘం గాని ఇంకా ఇతర కోపరేటివ్ వ్యవస్థలో పరిధిలోకి సహకార సంఘాలకు హెల్ప్ లైన్ ఏర్పాటుచేసి ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారం అందించడం జరిగిందన్నారు 3,000 మంది రైతులు రుణం తీసుకుంటే 29 వందల మంది కి కూడా చేయలేకపోయారని ఇక్కడ సుమారు రెండు కోట్ల 48600 బోనస్ కూడా ఇక్కడ ప్రభుత్వ పరంగా వేయించుకోవడం జరిగిందని. భారత దేశ చరిత్రలో స్వతంత్రం వచ్చిన కాలం నుండి ఈరోజు నియోజకవర్గంలో వర్ష కాలమే 52 వేల ఎకరాలకు నియోజకవర్గంలో వేసంగికి పంటలు పండించుకునే కార్యక్రమం ఈ నియోజకవర్గంలో తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ 29 కోట్ల చేయడమే కాకుండా రైతులు పండించే ధాన్యాన్ని కూడా 500 బోనస్ ఇవ్వడం జరిగిందని కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు కాల్వలకు శాశ్వతంగా సిమెంట్ లైనింగ్ మంజూరు చేయించి రాబోయే రోజుల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ,జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, అసిస్టెంట్ రిజిస్టర్ రాజు, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ రెడ్డి, జిల్లా మేనేజర్ మాధురి, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, వ్యవసాయ అధికారి ఐలయ్య, సీఈఓ పుట్ట సురేష్ డైరెక్టర్ లు గుర్రం సురేష్ ధరమ్ సోత్రామ్ సింగ్, రామంచ చంద్రయ్య తూర్పునూరి రమేష్, దుగ్యాల సుధాకర్ రావు, నామాల రమేష్ పూజారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న



**జిల్లాఅధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్**

జఫర్ గడ్, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: అన్ని దానంలోకెల్లా అన్నదానం మిన్న అని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో తిథి భోజన వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుండడం హర్షణీయమై న విషయమన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, కోశాధికారి బిక్షపతి,మండలశాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ ,ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమన్న, జోనల్ చైర్మన్ గందే సోమన్న, కోశాధికారి ఇమ్మడి అశోక్ , బోనగిరి నాగరాజు బోనగిరి శ్రవణ్ కుమార్ , రేవూరి శ్రీనివాస్ ,బెలిదె హరిశంకర్ ,గందె సీతారాములు,దాంశెట్టి రామయ్య,సంతోష్ , సుధీర్ పాల్గొన్నారు.

## వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ సాయి సుచరిత**

గణపురం రూరల్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సాయి సుచరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశ వర్కర్లు సిబ్బంది కి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సుచరిత మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతుందని ఎండలో తిరుగడం ఆరోగ్యానికి మంచిది కాదని తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి సిబ్బంది, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.



# నీటి సంరక్షణతోనే మానవ మనుగడ





### ప్రదాన మంత్రి కృషి సిన్చాయి యోజన వాటర్ షెడ్ రథ యాత్ర లో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు

మల్హార్, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : నీటి సంరక్షణ మానవ మనుగడకు ఎంతో అవసరం అని నీరు లేకుండా జీవించడం సాధ్యం కాదని మల్హార్‌రావు మండల తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు. శనివారం మండలంలోని పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో ప్రదాన మంత్రి కృషి సిన్చాయి యోజన వాటర్ షెడ్ రథ యాత్ర ప్రతిజ్ఞ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే తరాల వారికి సురక్షిత మంచినీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు నాటి, ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి నీటిని ఇంకించే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. శ్రమదానం కార్యక్రమం, కొత్త పనుల్లోకి భూమి పూజ నిర్వహించి నీటి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించి వాటర్ షెడ్ ప్రతిజ్ఞ. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ పిఓ శ్రీకాంత్, ఎంపీడీవో శ్యాం సుందర్, మాజీ సర్పంచులు, ఏపిఓ గిరి హరీష్, ఏపిఎం కమల, సిసి ఇందారపు రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు సతీష్, సునీత,



వివోఏలు,టెక్నికల్ అసిస్టెంట్లు, డబ్ల్యూడిసి మెంబర్స్, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 29 మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగని, కొత్త ఆశలతో, నూతన ఉత్సాహంతో నిండిన విశేషమైన రోజు అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో, సిరిసంపదలతో, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచిస్తూ, ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

## కృష్ణకాంత్ కుటుంబానికి అండగా ఉంటా



రాయపర్తి, మార్చి 29(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయ ఆఫీస్ బాయ్ పిల్లి కృష్ణ కాంత్ ఇటీవల ప్రమాదవాసత్తు రిజర్వాయర్ కాలువలో పడి మరణించగా శనివారం కృష్ణ కాంత్ కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి రాష్ట్ర మాజీ మంత్రి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ కాంత్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి,ఏనగందుల యాదగిరి,ముద్ర బోయిన సుధాకర్, చందు రాము యాదవ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు ఉగాది సంబురాలు

మహాదేవపూర్ మార్చి 29 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు బి .రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ముందస్తుగా ఉగాది సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సంబురాలకు మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ శశాంక్ హాజరై తెలుగు సంస్కృతి గొప్పదనాన్ని సంప్రదాయాల్లో దాగివున్న సైన్స్ ను వివరించారు. వేగంగా పరుగులు పెడుతున్న సాంకేతిక యుగంలో సనాతన సంప్రదాయం అనేది ఏమిటో కూడా తెలుసుకునే సమయం దొరకని పరిస్థితి. దానివల్ల తెలుగు ఏంటి తెలుగు సంస్కృతి ఏంటి పండగలేమిటీ అనేది పూర్తిగా తెలుసుకోలేకపోతే మనం ఎవరమో మన పూర్వీకుల సంస్కృతి ఏమిటో తెలియజేయడం కోసం ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించడం అనేది మంచి ఆలోచన అని మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ నిర్వాహకులను అభినందించారు.ఈ సంబురాలలో విద్యార్థులందరు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సీతకోక చిలుకల్లా గంతులు వేస్తూ ఆనందంగా పాల్గొన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని స్వీకరించారు.

## మొర్రవాని గూడెం పేసా గ్రామ సభ వాయిదా



వెంకటాపురం నూగూరు మార్చి 29 సూర్యా మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో మొర్ర వాని గూడెం పంచాయతీ అబ్బాయి గూడెం గ్రామంలో శనివారం ఉదయం జరిగిన పేసా గ్రామ సభ వాయిదా వేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అబ్బాయి గూడెం ఇసుక క్వారీ కొరకు పీసా గ్రామ సభ నిర్వహించడం జరిగింది.కోరం లేకపోవడం వల్ల,ఈ పీసా గ్రామ వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం ఎండిఓ రాజేంద్రప్రసాద్, ఎంపీఓ హనుమంతరావు , పిసా మొబలైసర్ రాజు, మాజీ ఎంపీటీసీ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి పి.రాజకుమారి, జీవనజ్యోతి, శిరీష, వేణు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం

నర్సింహులపేట మార్చి 29 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గోర్ గోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చినందుకు మండల కేంద్రంలో శనివారం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్ అధ్యక్షతన గిరిజనులు అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కార్పొరేట్ సెలూన్ వెంటనేక రద్దు చేయాలి

### నాయిని బ్రాహ్మణ కుల వృత్తి కన్నేసిన కార్పొరేట్ సంస్థలు



మల్హార్, మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : నాయి బ్రాహ్మణ కులస్తుల ఉపాధి కొట్టే కార్పొరేట్ సెలూన్లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయి అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని కొయ్యూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో నాయి బ్రాహ్మణ కులవృత్తిపై కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కుల వృత్తి మానవ జీవితంలోమనిషి పుట్టిన రోజు నుంచి మొదలుపెడితే మరణించిన తర్వాత కూడా కార్యక్రమాలు చేసేది మా కులమేనని తెలిపారు. అలాంటి మా పేద కుటుంబాల మీద భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి కార్పొరేట్ సెలూన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం 8వ రోజుకు నిరాహార దీక్షకు మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు కుల సంఘాల వివిధ పార్టీల నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం మా వృత్తిపరంగా మా అందరికి న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో నాయిని బ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 29 మేజర్ న్యూస్:రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారుజ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నానని, నిజాయితీ పరులైన అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు.ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవృద్ధికి కృషి జరుగుతోందని అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, 'సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే' అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమానికి వచ్చిన అతిథులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. అంగన్ వాడి సిబ్బందిప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో శాలువా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాన్గుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి, ఆర్డిఓ రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**తహసిల్దార్, ఎస్ఐ, ఎంపీడీవో**




నర్సింహులపేట మార్చి 29 సూర్యా మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు తహసిల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్,ఎంపీడీఓయాకయ్య. శనివారం మండల కేంద్రంలోని మజీద్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,ముస్లీం మత పెద్దలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

కాళేశ్వరం మార్చి 29 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి ధర్మకర్త కొండ్ర యోగేష్ మేకల సురేష్ ముల్కల రాజిరెడ్డి పాల్గొన్నారు ముస్లిం సోదరి సోదరమణులుకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





# గ్రామీణప్రాంతాల అభివృద్ధికి కార్పోరేట్ సంస్థలు ముందుకురావడం హర్షనీయం

## రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు రూరల్, మార్చి 29 ( మేజర్ న్యూస్ సూర్య ) : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఆర్ఎస్ నిధులతో కార్పరేట్ సంస్థలు ముందుకు రావడం హర్షనీయమని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ, మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం లోని జగ్గన్నపేటలో నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ సంస్థల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల అధికారులు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, జిల్లాలోని ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభలలో ప్రజలు నిర్ణయించిన పనులను పూర్తి చేయడం చెప్పుకోదగ్గ విషయమై అన్నారు. జగ్గన్నపేట గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారని, సోలార్ లైట్లు, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మంచినీటిని అందించనున్నారని అన్నారు. ఇదే తరహాలో ఎల్బీనగర్ గ్రామ ప్రజలు కోరిక మేరకు ఆటో, సైకిళ్లు గేదెలను అందించారని వివరించారు. కార్పొరేట్ సంస్థల యజమానులు గ్రామీణ ప్రాంతాలను మరో మూడు సంవత్సరాలు దత్తత తీసుకున్న పక్షంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా మారిపోతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుండగా మరోవైపు కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులు వెచ్చిస్తూ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, సి ఎస్ ఆర్ నిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని సీతక్క అన్నారు. సీఎస్ఆర్ నిధులతో కోటి 25 లక్షలతో 5 గ్రామాల్లో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి వివరించారు. అనంతరం ములుగు మండలం లోని ఇంచెంచెరువు పల్లె లో సర్వీస్ నౌ సంస్థ ద్వారా 25 లక్షల 50 వేలతో గిరిజన గ్రామ దత్తత అభివృద్ధి కార్యక్రమపనులను మంత్రి ధనసరి సీతక్క, నిర్మాణ్ ఆర్గనైజేషన్, పట్నాల, సర్వీస్ నౌ సంస్థ ప్రతినిధులు విద్యానంద, స్నేహ లత, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ టెక్స్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్- జనీరింగ్, సైట్ లీడర్, సైట్ సంగీత యనమంద్ర, వ్యవస్థాపకులు గ్లోబల్ సీఈవ్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన బార్ అసోసియోషన్ కమిటీ బాధ్యులు



స్టేషన్ ఘనపూర్, మార్చి29,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్ ఘనపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ బాద్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీ బాద్యులనుఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్టేషన్ ఘనపూర్ కోర్టు గురించి పలు విషయాలు కనకం రమేష్ వివరించారు. అందులో ముఖ్యంగా కోర్టుకు నూతన భవనము మంజూరు చేయించాలని అలాగే ఘనపూర్ కోర్టుకు రెగ్యులర్ ఆఫీసర్ ను కేటాయించే విధంగా లా సెక్రటరీతో మాట్లాడవలసిందిగా కోరిన వెంటనే ఎమ్మెల్యే లా సెక్రెటరీ తోటి మాట్లాడి అతి త్వరలోనే రెగ్యులర్ ఆఫీసర్ ను కేటాయించే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు మునిగాల రవీందర్, ఎస్ కె. షణ్ముకుమారి, పసునూటి శ్రీలత, టి.ఆర్ సాల్మన్ రాజ్, ఆమరోజు శ్రీనివాస్, గుర్రపు బాబు, శ్రీశైలం, మారపాక ప్ర లక్ష్మన్,వడ్లూరి వనిత, సిద్ధం శ్వేత పసునూటి రమేష్, అబ్బాస్ అలీ, రామకృష్ణారెడ్డి, జోగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో సారి అంగడి వేలం పాటలు



నెక్కొండ మార్చి 29: నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంతలో మేకలు గొర్రెల పశువుల రా, డైబజార్ గంప చీటీ కాంట్రాక్టు కొరకు శనివారం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నాలుగోసారి ఈ వేలం పాటలు సాగాయి. కాంట్రాక్టర్లు వేలం పాటలు పెంచేందుకు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో మేకలు గొర్రెల రాదారికి 15.59 లక్షలు, డై బజార్ గంప సిటీకి 3.74 లక్షలు మాత్రమే వచ్చాయి. నిర్దేశించిన ధర రాకపోవడంతో గ్రామపంచాయతీ యంత్రాంగం మరోసారి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈసారి డిపిఓ కు నివేదిక సమర్పించి తదుపరి నిర్ణయాన్ని ప్రకటిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం తెలిపారు.

## వాసవి కళ్యాణమండపంలో పంచాంగ శ్రవణం

నెక్కొండ మార్చి 29: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వాసము నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నెకొండలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దొడ్డ విజయకుమార్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సంస్కృతి సంప్రదాయాలను తెలియపరిచేలా ఆర్యవైశ్యులందరినీ ఒకేతాటి పైకి తీసుకురావడానికి పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశామన్నారు. నెక్కొండ కు చెందిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి,ప్రముఖ వైదిక జ్యోతిష పండితులు శ్రవ న్ శాస్త్రిల నూతన సంవత్సర పంచాంగ జ్యోతిష్య ఫలితాలు వివరిస్తారన్నారు .

# ఒకే దేశం ఒకే ఎన్నికల తోనే శాశ్వత అభివృద్ధి సాధ్యం...

## కృత్రిమపానీయాల నుండి వేసవిలో దూరంగా ఉండాలి

**.....ప్రధానోపాధ్యాయులు వెంకటేష్**

**కృత్రిమ పానీయాలు,సహజ పానీయాల పై విద్యార్థులకు అవగాహన.....**



నెల్లికుదురు మార్చి 29 మేజర్ న్యూస్(సూర్య) వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని కృత్రిమ పానీయాలనుండిదూరంగా ఉండాలని ఎంపీ యు పి ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేష్ అన్నారు.శనివారంమండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి,నైనాల ఎంపీ యుపిఎస్ పాఠశాలలలో వేరువేరుగా ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,ఏవి సంజీవరావు ఆధ్వర్యంలోఉగాది పర్వదినాన్ని పురస్కరించి,విద్యార్థులతో కలిసిషడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తాగిముందస్తుగా ఉగాది పండుగను పురస్కరించి,కృత్రిమ పానీయాలు, సహజ పానీయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరంవారు మాట్లాడుతూ వేసవి ఎండలుతీవ్రంగా ఉండడం వల్ల కృత్రిమ పానీయాలనుతీసుకోవద్దని, సహజపానీయాలైనటు వంటిఉగాది పచ్చడి,నిమ్మరసం,మజ్జిగ,రాగి జావా,కొబ్బరి నీళ్లు,చెరుకు రసం,అంబలి,పండ్ల రసాలతోఎండ దెబ్బ నుండిమనల్ని మన రక్షించుకునిసురక్షితంగా ఉండగలుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి ప్రసాద్,అశోక్,యాకిరెడ్డి,అనిల్,సంపత్,ఏ ఏ పీ సి కమిటీ,నైనాల పాఠశాలఉపాధ్యాయులు సోమయ్య,రాంబాబు,రాజు,రాకేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాలు వరికోత సమయంలో అందుబాటులో ఉండాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల**





మహబూబాబాద్,మార్చ్ 29,మేజర్ న్యూస్ (సూర్య)వరి కోత యంత్రాలు వరికోత సమయంలో అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల అన్నారు.మహబూబాబాద్ లోని జిల్లాలో ఉన్న వరి కోత యంత్రాల ఓనర్లతో యాసంగి 24 సాగుచేసిన వరి పొలాల కోతలకు సంబంధించి సమీక్ష సమావేశం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి కోత యంత్రాలు వరికోత సమయంలో అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి టి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వరి కోత యంత్రాల ఓనర్లు వెహికల్ తో పాటు డాక్యుమెంట్స్ దెగ్గర ఉంచుకోవాలన్నారు.ప్రభుత్వం సూచించిన ఆర్పిఎం తో హార్వెస్టర్ చేయాలని, తాలు రాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ శ్రీనివాసరావు,మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఏఈవోలు పూజిత , సాయి ప్రకాష్, రంజిత్ ఏమో టెక్నికల్ మోహన్ మరియు జిల్లాలో ఉన్న వరి కోత మిషన్ ఓనర్లు పాల్గొన్నారు.





**సీనియర్ నాయకులు చెల్పూర్ వెంకన్న**

**ఒకే దేశం ఒకే ఎన్నికతో వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా**

**ముఖ్య వక్త బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్**

**ఒకే దేశం ఒకే ఎన్నికతో శాశ్వత అభివృద్ధి**

**జిల్లా కౌన్సిల్ సభ్యులు పాదిల నరసింహా రెడ్డి**

**ఒకే దేశం ఒకే ఎన్నికతో రాజకీయ స్థిరత్వం**

**మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్..**

కేసముద్రం,మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య): ఒకే దేశం ఒకే ఎన్నికల తోనె సంపూర్ణ ఆర్థిక అభివృద్ధి సాద్యం అవుతుందని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు, గూడూర్ మాజీ ఎంపీపీ కార్యక్రమ ముఖ్య అతిధి చెల్పూర్ వెంకన్న అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ దృష్టి కోణం అంశంపై శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని ఆంద్ర మిల్లు ప్రాంగణంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు,గూడూర్ మాజీ ఎంపీపీ చెల్పూర్ వెంకన్న మాట్లాడుతూ.. అన్ని ఎన్నికలు దేశ వ్యాప్తంగా కొన్ని రోజుల వ్యవధిలో ఒకే సారి నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆర్థిక భారం తగ్గి అభివృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ విషయంపై బీజేపీ కార్యకర్తలందరూ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే భావన రాజకీయ, ఆర్థిక, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా ఉంటుందని,ఆ భావన నుంచి ఉత్పన్న మైన ఆలోచనే ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదన అని అన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోకసభ,రాష్ట్ర శాసనసభల ఎన్నికలు నిర్వహించడం ద్వారా సమర్థవంతమైన పాలనను అందించ వచ్చుని, జమిలి ఎన్నికల విధాన ప్రధాన లక్ష్యం ఎన్నికల నిర్వహణ ఖర్చులను గణనీయంగా తగ్గించడమని, ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో పదేపదే ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ పాలనకు ఆటంకం ఏర్పడి అభివృద్ధి కుంతుపడుతున్నదని ముఖ్య వక్త బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తుంపిళ్ళ శ్రీనివాస్ అన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలు సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం,భద్రతా బలగాలు,ఎన్నికల సిబ్బందిపై మళ్లీ మళ్లీ భారం పడటం వంటి సమస్యలు ఎదురవు తున్నాయని,ఒకే ఎన్నికల ద్వారా అభివృద్ధిపై దృష్టి పెట్టడం, సుస్తిర పాలనా అందిచడానికి పాలకులకు వీలవుతుందని అయన అన్నారు.భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన తర్వాత 1952, లో నుంచి 1967 వరకు భారత దేశంలో పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల ఎన్నికలు ఒకేసారి (జమిలి)సార్వత్రిక ఎన్నికలు నిర్వహించ బడ్డాయని ఆయన గుర్తుచేసారు.అయితే దురదృష్టవశాత్తూ 1967లో కొన్ని రాష్ట్ర అసెంబ్లీలు మధ్యలోనే రద్దు చేయడం కారణంగా ఈ ప్రక్రియ భంగమైందని అన్నారు.1970లో లోకసభ కాలపరిమితిని తగ్గించడంతో, జమిలి ఎన్నికల విధానానికి అప్పటి పాలకులు తూట్లు పొడిచారని అన్నారు. తద్వారా దేశంలో ఎన్నికలు తరచుగా జరుగుతూ ప్రజా ప్రతినిధులు పాలనా పై దృష్టి పెట్టడం కన్నా నిత్యంవచ్చే ఎన్నికల రాజకీయాలపైనే దృష్టి కేంద్రికరించడం వలన పాలనా వ్యవస్త కుంటుపడి అభివృద్ధి నిరోధకంగా మారుతున్నదని అన్నారు . ప్రస్తుతం, ప్రతి రాష్ట్రం వేర్వేరు కాలాల్లో ఎన్నికలు నిర్వహించుకోవడంతో దేశం ఎప్పుడూ ఎన్నికల మోడ్'లోనే ఉంటుందని, ఉదాహరణకు తెలంగాణ లో 2014 సంవత్సరంలో లోకసభ ,అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగాయని, 2018లో అప్పటి ముఖ్యమంత్రి ముందస్తుగా రాజకీయ ప్రయోజనాల కొరకు అసెంబ్లీని రద్దు చేయడంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2018, లోక్ సభ ఎన్నికలు 2019 లో జరగడంతో ఈ రెండు ఎన్నికలలో కోట్ల రూపాయల ప్రజాధనం, మానవ వనరలు దుర్వినియోగం అయి యంత్రాంగానికి పెనుభారం గా మారిందని అన్నారు. జమిలి ఎన్నికలు సరికొత్త ప్రయోగమేమీ కాదని, అది గతం పునరావృతం మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు.దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా అధిక భారంపడి ప్రజాధనం వృధా అయి, రాజ కీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. అందుకే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్దాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ బిజెపి శ్రేణులకు ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ కు హాజరైన ముఖ్య వక్త, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ , జిల్లా నాయకులు రడం వెంకన్న, రామడుగు వెంకటాచారి, మైనార్టీ మోర్చా జిల్లా నాయకుడు మహమ్మద్ ఖాసీం, కార్యక్రమ కన్వీనర్ బోనగిరి ఉపేందర్ ,కో కన్వీనర్ సింగంశెట్టి మధుకర్, మండల నాయకులు బోగోజు నాగేశ్వరచారి, జమ్ముల గోపాల్ రెడ్డి,బచ్చు లక్ష్మినారాయణ,మంగిశెట్టి నాగయ్య,శక్తి కేంద్ర ఇన్ చార్జ్ కొండపల్లి మహేందర్ రెడ్డి, గొట్టే వెంకన్న, చంద్రకళ,లత,బెజ్జం సురేష్, పలస రవి, ఎలబొయిన కరుణాకర్, ప్రభాకర్, బొల్లోజు వీరాచారి, కంచు సురేందర్, వెంకన్న, సోమరాజు ,మూడు అశోక్, పోలేపల్లి సంపత్ రెడ్డి, జాటోత్ నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకము

**నమస్తే తెలంగాణ జర్నలిస్టును అరెస్ట్ చేయడం**

**హేయమైన చర్య,**

**ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోవాలి,,**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,**



పెద్దవంగర, మార్చి 29, (సూర్య న్యూస్)సమ సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు నమస్తే తెలంగాణ పెద్దవంగర మండల రిపోర్టర్ కొండ సతీష్ ను అరెస్టు చేసి మెహబూబాబాద్ జిల్లా సబ్ జైల్లో పెట్టడం హేయమైన చర్యని, ఇది ప్రభుత్వానికి తగదని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జర్నలిస్టులపై ఇలా అక్రమ అరెస్టులను చేయించడం పోలీసులకు ప్రభుత్వానికి తగునా అని ఇలాంటి చర్యలకు పాల్పడితే ఖబర్దార్ అని, అరెస్ట్ అయిన జర్నలిస్ట్ కొండ సతీష్ తో మూలాఖత్ అయిన సందర్భంగా హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ లో బయట వ్యక్తులతో విందు పార్టీలు చేసుకునే సమాచారాన్ని బయట పెట్టడం అతడు చేసిన తప్పా అని, దానిపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం ఇది ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు తీరని మచ్చ తెచ్చారని ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. వెంటనే విడుదల చేయకపోతే ప్రభుత్వంపై వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి జర్నలిస్టుల తరఫున పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని సూచించారు. మూల కథ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరామ్ సుధీర్, ఇతర మండలాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలకు మహర్దశ

### సిసి రోడ్డు పనులను ప్రారంభించినకాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుపల్లె యాకయ్య.



నెల్లికుదురుమార్చి 29 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీపాలనలో గతంలోనూ ప్రస్తుతం లోనూ అభివృద్ధిలోగ్రామాలకు మహర్దశవచ్చిందని కాంగ్రెస్ పార్టీగ్రామ పార్టీ అధ్యక్షులుపల్లె యాకయ్య అన్నారు.శనివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలోపార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ నిధులతోసీసీ రోడ్డు పనులనుగ్రామ పార్టీ అధ్యక్షులు పల్లెయాకయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూప్రజలు అభివృద్ధిచెందాలంటేసంక్షేమ పథకాలు అంది ఇవ్వాలనిగతంలో కాంగ్రెస్ పార్టీఅమలు చేసిన పథకాలకు పేర్లు మార్చికొనసాగించారని,నిజమైన అభివృద్ధికాంగ్రెస్ పార్టీతోనేసాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పొనుగోటి కిషన్ రావు,మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య, సొంటి రెడ్డి అశోక్ రెడ్డి,గ్రామ పార్టీ కార్యదర్శి జీలకర కరుణాకర్,మాజీ వార్డ్ మెంబర్ యశోద,పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం ప్రకటన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి.29, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ సి.డి.పి.ఓ, ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు నందుఏప్రిల్ 2 న ఉదయం 11:30 గంటలకు వేలం పాట ఉంటుందని సిడిపిఓ శిరీష శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. సి.డి.పి.ఓ, ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు నందు 1998 సం.నకు చెందిన ప్రభుత్వ వాహనం నెం. AP36E 6254 (జీపు) మార్కెట్ వాల్యూ ప్రకారం 29,000/- లకు ఆర్టీఓ మహబూబాబాద్ వారితో ధర నిర్ధారించనైనదని ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9642174243, 9494249940, 9618699815. ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని అన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



డోర్నకల్ మార్చ్ 29: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్సహకారంతో మంజురైనా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుమేర్ చంద్ జైన్ పంపిణీ చేశారు.డోర్నకల్ గ్రామానికి చెందిన చిట్టిమల్ల.సుశీలకు ముఖ్యమంత్రి సహాయనిధి 27,500 విలువగల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణకాంగ్రెస్ నాయకులు మల్లం.అనిల్,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







### పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు,
### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,
### రాష్ట్ర అభివృద్ధి సంకల్పానికి నిదర్శనం
### 6 గ్యారెంటీల అమలు,,
### పాలకుర్తి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం,
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి,,

పెద్దవంగర, మార్చి 29, (సూర్య న్యూస్)ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సెలెక్ట్ అయినా మండలంలోని పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఉద్దేశంతో ప్రతి పేదవాడి కలను నిజం చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పేదవాడి పక్షపాతిగా నిలిచిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.

ఈ సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంకల్పానికి నిదర్శనం ఆరు గ్యారెంటీలను అమలు చేయడమేనని అన్నారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఆధునిక వసతులతో నిర్మించి ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, నాయకులు రాజు, హరికృష్ణ, వెంకన్న, సీతారాం నాయక్, మద్దెల యాకన్న, కర్ణాకర్, అధికారులు,తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## నిస్వార్ధమైన సేవలందించి నప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చ్ 29, మేజర్ న్యూస్ (సూర్య):వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది,పేదలకు నిస్వార్ధమైన సేవలందించి నప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారనిమహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న సన్మానోత్సకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరుయ్యారు.మహబూబాబాద్ జిల్లాలోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టర్ మురళీధర్ అంచలంచలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా సేవలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.మరొక ఆత్మీయ అతిథి రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్,పదవి విరమణ మహెూత్సవానికి వచ్చి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవ సేవ అని పేర్కొంటూ మురళీధర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వము ఈ జిల్లాలో వైద్యాధికారులుగా పని చేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్,డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సుధీర్ రెడ్డి ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవి రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలు జరుపుకున్న ఎంపీపీఎస్ పెద్దకోడెపాక పాఠశాల





శాయంపేట, మార్చి 29, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దకోడెపాక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థులతో కలిసి ఉగాది వేడుకలను శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉగాది పండుగ ప్రాశస్తం గురించి విద్యార్థులకు తెలిసే విధంగా ఉగాది పచ్చడి, భక్ష్యలను తయారుచేసి విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థుల చిత్రాలతో రూపొందించిన కాలమానిని ( క్యాలెండర్)ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కుమారస్వామి, పెద్దకోడేపాక కాంప్లెక్స్ హెచ్ఎం ఏం సారయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుని అంత్యక్రియలకు రూ.25 వేల ఆర్థికసాయం



గీసుగొండ మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన వీరగోని కుమారస్వామి సీనియర్ సిటిజన్ అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు.కాగా అతని అంత్యక్రియల సహాయార్థం,తన బాల్య స్నేహితుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, స్నేహబంధంతో రూ. 25 వేలు నగదుసాయం గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి,ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, మహ్మద్ సోనీ, నర్శెట్టి శ్రీనివాస్ మరియు స్థానిక పెద్దలు వీరగోని నాగేష్,పొగాకు బిక్షపతి, వీరగోని పరశురాములు, దొనికెల రాములు,బండారు వెంకటేశ్వర్లు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఫ్రూట్ ఫెస్ట్





నడి కూడ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం యు కే లో ఉంటున్న గోళ్ళ అస్మిత శ్రీమన్ దంపతుల ముద్దుల కుమారుడు శక్తి స్వరూప్ పుట్టినరోజు సందర్భంగా ఫ్రూట్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పండ్లు మన ఆరోగ్యానికి చాలా అవసరమని ఎందుకంటే అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయనీ, ఇవి మన శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయనీ, రోగనిరోధక శక్తిని పెంచు తాయనీ మరియు వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడు తాయనీ అన్నారు.పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి మరియు కణాల నష్టం నుండి రక్షిస్తాయనీ,కొన్ని పండ్లు గుండె జబ్బులు, మధుమేహం మరియు కొన్ని రకాల క్యాన్సర్ల నుండి రక్షించడంలో సహాయపడతాయనీ.పండ్లు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయనీ, మలబద్ధకం నివారిస్తాయనీ మరియు శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తాయనీ.పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మం మరియు జుట్టుకు పోషణ అందించి, వాటిని ఆరోగ్యంగా ఉంచుతాయనీ,పొటాషియం అధికంగా ఉండే పండ్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయని ,పండ్లు ఎంచుకునేటప్పుడు తాజావి, రంగురంగులవి, మరియు మచ్చలు లేనివి ఎంచుకోవాలనీ.మీరు తినే పండ్ల రకాన్ని బట్టి, వాటిని ఎలా నిల్వ చేయాలి అనేది తెలుసుకోవాలనీ.పండ్లను కడిగి, తొక్కతో సహా తినడం మంచిదనీ, ఎందుకంటే తొక్కలో కూడా పోషకాలు ఉంటాయనీ,ప్రతిరోజూ వివిధ రకాల పండ్లను తినడం ద్వారా, శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు లభిస్తాయనీ అన్నారు. అనంతరం పిల్లలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. మరియు అస్మిత శ్రీమన్ దంపతులకు ప్రధానోపాధ్యాయు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచ రాజు కుమార్ అంగన్వాడి టీచర్స్ బీముడి లక్ష్మీ,నందిపాటి సంధ్య, ఆయాలు సుశీల సరోజన రమ పాల్గొన్నారు.

# మండల సమాఖ్య 85 వ సమావేశం



తరిగొప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య) జీవనజ్యోతి మండల సమాఖ్య తరిగొప్పుల మండలములో మండల సమాఖ్య 85 వ సమావేశములో కొత్త బైల నిబంధన ప్రకారం ఎన్నికలలో మొత్తం 20 గ్రామ సంఘాలలో నీ ప్రతి 2 గ్రామ సంఘులకు ఒక్క నియోజకవర్గ ఏర్పాటు చేసి ఆ నియోజకవర్గ నుండి 10 మంది సభ్యులను చెరుచుకున్నారుసభ్యులు అందరూ కలసి అందులో నుండి 3 గురు పాలకవర్గం లను ఎన్నుకోవడం జరిగింది ఈ ముగ్గురు ఓబీ లలో అధ్యక్షురాలుగా పిల్లి భూలక్ష్మి కార్యదర్శిగా తలపెల్లీ రమాదేవి కోశాధికారిగా కావటి మాధవి ఎన్నికోవడం జరిగింది ఈ ఎన్నికల కార్యక్రమానికి విజయ సీసీ యాదగిరి సిద్ధులు, స్వర్ణలత మరియు 20 గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.లో కొత్త బైల నిబంధన ప్రకారం ఎన్నికలలో మొత్తం 20 గ్రామ సంఘాలలో నీ ప్రతి 2 గ్రామ సంఘులకు ఒక్క నియోజకవర్గ ఏర్పాటు చేసి ఆ నియోజకవర్గ నుండి 10 మంది సభ్యులను తీసుకున్నారుఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ కలసి అందులో నుండి 3 రు పాలకవర్గం లను ఎన్నుకోవడం జరిగింది ముగ్గురు ఓబీ లలో అధ్యక్షురాలుగా పిల్లి భూలక్ష్మి కార్యదర్శిగా తల్లపెల్లి రమాదేవి కోశాధికారిగా కావటి మాధవి ఎన్నికోవడం జరిగింది ఈ ఎన్నికల కార్యక్రమానికి విజయ మేడం, సీసీ లు యాదగిరి, సిద్ధులు ,20 గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ



పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అమావాస్య అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, రాపాక ఉపేందర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు దొడ్డ వెంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జల సోమన్న, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలుగుదేశం పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు గజ్జెల్లి వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1982 వ సంవత్సరం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బడుగు బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయంగా పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. అనాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ఎన్టీఆర్, రాబోవు రోజుల్లో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలో తేవడానికి కృషిచేస్తామని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినటువంటి నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారిని రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల ప్రజల కడుపునింపి మహిళలకు ఆస్తిలో సమన హక్కు వాటా ఉండాలని వృద్ధులకు పింఛన్లు అందజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీ రామారావు గారిని కొనియాడారు తెలుగుదేశం పార్టీ ఆంధ్ర పార్టీ కాదు హైదరాబాదు నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన పార్టీ అని ఈ పార్టీని తెలంగాణలో మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని బడుగు బలహీన వర్గాల ప్రజలు మళ్ళీ ఏకమై తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలో కి తేవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం ఎల్లయ్య,వరంగల్ పార్లమెంట్ హడాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్, తెలుగుదేశంపార్టీ మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు గజ్జెల్లి విమల, మండల ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ , మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య కరెంట్ షాక్ తో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు కూరగాయలను అందించడం జరిగింది. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కాటబత్తిని లలిత జన్మదిన సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్. మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య





### ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.. నడికూడ మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు..

నడి కూడ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం చౌటుపర్తి ప్రాథమికోన్నత పాఠశాల పాఠశాల వార్షికోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈసమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడెం రాజేందర్ బాబు అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడికుడ మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు మరియు పిఆర్టియు టీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమంతరావు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని,ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని నియామకం కాబడ్డ ఉపాధ్యాయులచే బోధన జరుగుతుంది. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు గుణాత్మకమైన విద్య, ఆటలు, సాంస్కృతి కార్యక్రమాలు ,విలువలతో కూడిన విద్యను అందించుటకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. కాబట్టి రాబోయే విద్యా సంవత్సరంలో గ్రామంలోని అందరి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని గ్రామ ప్రజలను కోరారు. పి ఆర్ టి యు టి.ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ తో పాటుగా ఐఎఫ్పి బోర్డ్ , ద్వారా ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుంది .రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థులసంఖ్యను పెంపొందించేటందుకు ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు . పిల్లలు స్వయం పరిపాలన దినోత్సవం మరియు అన్యువల్ డే ప్రోగ్రాం లో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలను మరియు ఆటపాటలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులనుగ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గూడెం రమ్య పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. సదానందం ఏం. రామయ్య ఎన్. జగదీష్ జి. నాగరాజు టి.జయప్రకాష్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి శ్రీలత ఎల్ జయ మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ



### సమయానికి హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు

పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలో కలియ తిరిగి దవాఖాన నిర్వహణ, సిబ్బంది గైర్హాజర్, మందుల లభ్యత వంటి అంశాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకొని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరుకాని పరిస్థితిని చూసి. ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఆమె సీరియస్ అయ్యారు. అక్కడి నుండే నేరుగా జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి, డ్యూటీలో లేని వారిపై చర్యలు తీసుకోమని ఆదేశించారు. అలాగే మందుల సరఫరా, శానిటేషన్ లను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీడియాతో మాట్లాడుతూ%ొ%. ప్రజల ప్రాణాలను రక్షించే వైద్య సిబ్బందే బాధ్యతారాహిత్యంగా వుండటం బాధాకరమని, వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. అమ్మా! పానం ఎట్లుంది?%ొ%. వైద్యం అందుతుందా?%ొ% డాక్టర్లు వస్తున్నారా?%ొ%. అంటూ%ొ% అక్కడి పేషెంట్లతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను వెంటనే తీర్చడానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ మదర్, మండల నాయకులు గాదెపాక భాస్కర్, కామరాపు సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి

## - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య)దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఎడెల్లి శ్రీను కుమార్తె సోనీ అనారోగ్య కారణంతో హాస్పిటల్ లో చికిత్సపొందిన నంతరం సీఎం సహానిది కోసం దరఖాస్తు చేసుకోగా వారికి శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యాశస్విని రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లలో చికిత్స చేయించుకున్న పేద నిరుపేద ప్రజలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ధర్మాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు సంగి రవికుమార్ యూత్ అధ్యక్షుడు ఎడెల్లి మధు సీనియర్ నాయకులు దౌపాటి రవి దౌపాటి నరసయ్య రామచంద్రు నాయక్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మంద అశోక్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లోనిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భీమదేవరపల్లి, మార్చి 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి సుమన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని అన్నారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇందులో మాజీ సర్పంచ్ గోనెల సంపత్, మాజీ ఉపసర్పంచ్ బొల్లి కనకయ్య, పోల్సాని గోపాల్ రావు పాల్గొన్నారు.

## బహుజన మహనీయుల వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి-తూళ్ళ వెంకన్న

### బహుజన చైతన్య ఐక్యవేదిక తరపునతహసిల్దార్ కి వినతిపత్రం అందజేత



నెల్లికుదురుమార్చి29 మేజర్ న్యూస్(సూర్య) బహుజనమహనీయుల వారోత్సవాలనుస్వయంగా ప్రభుత్వమే నిర్వహించాలనిబహుజన చైతన్య ఐక్యవేదికనాయకులు తూళ్ళవెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయంలోబహుజన చైతన్యఐక్యవేదిక నాయకులురాష్ట్రవ్యాప్తంగాబహుజనమహనీయుల వారోత్సవాలుప్రభుత్వం నిర్వహించాలనివినతి పత్రంఅందజేశారు. అనంతరంతూళ్ల వెంకన్న మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 5 నుండి14వ తేదీ వరకునిర్వహించే బహుజనమహనీయులు బాబు జగ్జీవన్ రావ్,అంబేద్కర్,జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే వారోత్సవాలను ప్రభుత్వపరంగాగ్రామ గ్రామాన నిర్వహించి, మహనీయుల చరిత్రపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఈసంపల్లి సైదులు, బాబు గౌడ్,గుట్టయ్య,వివేక్, వెంకన్న,హరీష్,అశోక్, రవి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేత



పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్యపాలకుర్తి మండలం గూడూరు గురుకుల పాఠశాలలో గత సంవత్సరం డిసెంబర్ 31 2024 నుండి 2 జనవరి 2025 ఉత్తరప్రదేశ్ రాష్ట్రములో గాజు పురాలో జరిగిన ఇంటర్నేషనల్ టెన్నిస్ వాలీబాల్ ఫెడరేషన్ వఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో గూడూరు పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు నేషనల్ లో పాల్గొన్నారు. ఆ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల ప్రిన్సిపల్ రేణుకా రాథోడ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు ఆటోలో కూడా ఆసక్తి చూపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టి సుస్మిత మరియు పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# భారతదేశం సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు,



తరిగొప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ శనివారం రోజున ఏక్ భారత్ శ్రేష్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులలో హర్యానా కల్చరల్ సాంప్రదాయాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్యానా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణ మరియు నృత్య ప్రదర్శనలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏక్ భారత్, శ్రేష్ట భారత్ ఇన్చార్జి ఉపాధ్యాయిని నాగవెల్లి అనిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే హర్యానా వంటకాలు,సంప్రదాయ వేశాధారణలతో నాట్య ప్రదర్శన చేశారు.భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సంస్కృతి, సంప్రదాయాల అవగాహన మార్పిడి వంటి భిన్నత్వం లో ఏకత్వ భావన పెంపొందించే ఏకత భావాన్ని స్వర్గీయ దేశ ఉప ప్రధాని సర్దార్ వల్ల భాయ్ పటేల్ జన్మదినం రోజు ఐన అక్టోబర్ 31,2015, వారి 140వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంను ప్రారంభం చేశారు.ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులలో ఏక్ భారత్, శ్రేష్ట భారత్ లో బాగంగా హర్యానా సంస్కృతి సాంప్రదాయాలను వివిధ రకాల వేషాధారణలు, వివిధ రకాల నృత్యాలు, మరియు వివిధ రకాల వంటకాలతో ప్రదర్శన మరియు నాట్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ

ఒకటే భారతదేశం, ఉన్నతమైన భారతదేశంగా చూడాలని ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, నేటి బాలబాలికలే రేపటి భావిభారత పౌరులు... భవిష్యత్తు భారతాన్ని ఉన్నతంగా ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని, దేశ ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని,మనల్ని ఐక్యత, సహనం, మరియు సృజనాత్మకతతో జీవించటానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులుహహిపొలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా,తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్,గూడ నాగరాణి,తెజావత్ శ్రీనివాస్,మారోజు కవిత శ్రీ, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆంగోతు సుజాత,కుర్న మంజుల, సీఆర్పీ మహాలక్ష్మి కన్నారపు అనూష తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి...!!

పాలకుర్తి మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామము పాలకుర్తి మాజీ ఎంపీపీ కీ " శే"సిద్ధం చిన రాజయ్య సతీమణి, దర్దేపెల్లి మాజీ ఎంపీటీసీ సిద్ధం యుగేందర్ తల్లి కౌసల్య దేవి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.

**చెన్నూరు సోమలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

పాలకుర్తి పట్టణ కేంద్రంలోని మండల ఆర్య వైశ్య సంఘంనాయకులు, వ్యాపార వేత్త చెన్నూరు వెంకటేశ్వర్లు తల్లి చెన్నూరు సోమలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె పార్థివ దేహానికిమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు ఓదార్చరు.అదేవిదంగా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో నీరటి వీరాస్వామి, పెద్ద తండా (కే) గ్రామంలో దారావత్ దేవేందర్ ల కుటుంబాలను కూడా ఎర్రబెల్లి దయాకర్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మహేందర్ నాయక్, గర్వాందుల మల్లేష్, కడుదుల కర్ణాకర్ రెడ్డి, లాకావత్ సురేష్ నాయక్,చారగొండ్ల ప్రసాద్, గజ్జి



సంతోష్ కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరి రవీందర్, నాగమళ్ళ సోమేశ్వర్ మరియు తదితరులు ఉన్నారు.

# లకావత్ దొర్జన్ చిత్రపటానికి నివాళులు కుటుంబానికి పరామర్శ



దేవరుప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని మాదాపురం దుబ్బతండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లకావత్ కిషన్ తల్లి దొర్జన్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం వారి ఇంటికి వెళ్లి దొర్జన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు



తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం నాయకులు మడికోండ ఎల్లయ్య తాటిపల్లి మహేష్ గండిపల్లి యాకయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి



దామెర:సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని పసరుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒక మహిళ మృతి చెందినది. వివరాల్లోకి వెళితే శుక్రవారం సాయంత్రం సమయంలో రేగొండ గ్రామానికి చెందిన 55 సంవత్సరాలు గల నేరెళ్ల జయలక్ష్మి అను మహిళ రోడ్డు క్రాస్ చేస్తుండగాహనుమకొండ నుండి పరకాల వైపు వస్తున్న TS 03 UC 6670 నెంబర్ గలఆర్టీసీ బస్సు డ్రైవర్ ముక్కెర కుమారస్వామి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీ కొనగా జయలక్ష్మి తలకి బలమైన గాయాలు అయ్యి కాలు విరగడంతో అక్కడ ప్రత్యక్షంగా చూసినవారు 108 వాహనంలోఎం జి ఎమ్ తీసుకొని వెళ్లగా, చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందినది. మృతురాలి కుమారుడు నేరెళ్ల శంకర్ దరఖాస్తు ఇవ్వగా దామెర ఎస్ఐ కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీరన్న ఆలయానికి ఎలక్ట్రికల్ డ్రమ్ వితరణ



భీమదేవరపల్లి, మార్చి 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి ఎలక్ట్రికల్ డ్రమ్ ను వితరణ చేశారు. జగిత్యాల పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కేసరి బాబు శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తండ్రి అంజన్ బాబు జ్ఞాపకార్థం ఆలయానికి డ్రమ్ ను అందించినట్లు ఆయన తెలిపారు. డ్రమ్ ను గుజరాత్ రాష్ట్రం నుంచి తెప్పించినట్లు, దాని విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. కొత్తకొండ వీరన్న ఆలయానికి భక్తులు నిత్యం అధిక సంఖ్యలో విచ్చేస్తూ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## మహా అన్నదానం నిర్వహించిన శివశక్తి జ్యువెలర్స్



నెల్లికుదురుమార్చి 29 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని శివశక్తి జ్యువెలర్స్ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిఉగాది పర్వదినానికిముందు రోజు మహా అన్నదానం నిర్వహిస్తామనిశివశక్తి జ్యువెలర్స్ నిర్వాహకులురాందేవ్ శర్వాణిఅన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శివశక్తి జ్యువెలర్స్ఆధ్వర్యంలో విద్యార్థులతో పాటుగ్రామస్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూఉగాది పండుగతో ప్రతి ఒక్కరికిమంచి జరగాలని ఆకాంక్షిస్తూఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వన్ రాంజాట్,ఆర్కే కేవుల్ సింగ్,సర్వన్ లాల్జాట్,చేతన్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఖరీఫ్ రబీ కాలాలకు దిట్టైనా మొక్కజొన్న విత్తనంనూజివీడు సీడ్స్ వారి "టాలెంట్ -8448.










కొత్తగూడ మార్చి 29 (మేజర్ న్యూస్ (సూర్య)ఖరీఫ్ – రబీ కాలాలకు దిట్టైనా మొక్కజొన్న విత్తనం "టాలెంట్ –8448 విత్తనమేనని నూజివీడు సీడ్స్ వారి "టాలెంట్ "8448 మొక్క జొన్న వంగడం తోనే రైతులు అధిక లాభాలు పొందుకుంటారని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏఎస్ఎం మురళి మోహన్ అన్నారు. శనివారం కొత్తగూడ మండలంలోని బొత్తవాని గూడెం గ్రామంలో కల్తీ సుదర్శన్ అనే రైతు వేసిన నూజివీడు సీడ్స్ వారి నూతన రకం టాలెంట్–8448 మొక్కజొన్న వంగడం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శనకు విచ్చేసిన వరంగల్ ఎ.ఎస్. ఎం. మురళీమోహన్ మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ వారి టాలెంట్– 8448 అనే నూతన మొక్కజొన్న వంగడంతోనే రైతులు అధిక లాభాలు పొందుతారని. ఈ రకం మొక్కజొన్న ఖరీఫ్, రబీ లో కూడా సాగు చేయవచ్చని అని ఎటువంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడుతుందని తెలిపారు. ఈ కంకి గింజలు ఎరుపు రంగును కలిగి ఉంటాయని అన్నారు. అదేవిధంగా కంకి కండి చివరి వరకు అధిక గింజలను కలిగి ఉంటుందని, ఈ యొక్క విత్తన రకమును రైతులంతా కూడా సాగు చేయవచ్చునని, నూజివీడు సీడ్స్ వారి టాలెంట్ మొక్కజొన్న విత్తనంతో రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడిని పొందుకుంటారని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శన విచ్చేసిన రైతులు టాలెంట్– 8448 విత్తనం పట్ల,ఆసక్తి కనపర్చారు.పొడవాటి లావైనా కంకి, కంకి కండ చివరి వరకు గింజలు,ఎరుపు రంగు తో కూడిన గింజలు, గింజలు అధిక వరుసలు ఉండడంతో దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఖరీఫ్ లో యొక్క టాలెంట్ –8448 విత్తన రకాన్ని కచ్చితంగా సాగు చేస్తామని ఈ సందర్భంగా రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎండిఓ ఎస్. క్రాంతి కుమార్, నర్సంపేట ఎండిఓ, ఫరీద్ పాషా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపాలిటి లోని సమస్యలపై దృష్టి సారించాలి..

### డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతిపత్రం అందజేత..



కేసముద్రం, మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా ఏర్పాటైన కేసముద్రం మున్సిపాలిటీలోని సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి శనివారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసముద్రం మున్సిపాలిటి 25 జనవరి 2025 నాడు ఏర్పాట్లయి నట్లుగా ప్రభుత్వం ప్రకటించినది. నూతన మున్సిపాలిటీలో కేసముద్రం (విలేజ్), కేసముద్రం స్టేషన్, అమీనాపురం,ధన్నసరి, సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయితీలను కలుపుతూ నూతన మున్సిపాలిటి ఏర్పాటు అయినది.ఏర్పాటు అయి మూడు నెలల కాలంలో వరంగల్ కార్పోరేషన్ డిప్యూటి కమీషనర్ ను తాత్కాలిక కేసముద్రం మున్సిపాలిటి కమీషనర్ గా, సింగని ప్రభాకర్ వార్డు ఆఫీసర్ గా, యండి. అన్సార్ బిల్ కలెక్టర్ గా నియమితు లైనట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో మున్సిపాలిటిలో అన్ని విభాగాల అధికారులను నియమించి మున్సిపాలిటి
పరిపాలన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటి పరిధిలోని 5 గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా రన్నారు. ఉన్న అధికారులు కూడా అందుబాటులో ఉండటం లేదని,అదే విధంగా మున్సిపాలిటి పరిధిలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద కోటి యాభై లక్షలు మంజూరి అయితే మున్సిపాలిటిలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేయరాదని కలెక్టర్ నిలుపుదల చేయడం జరిగిందని అంబటి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.మున్సిపాలిటిపరిధిలో 5 గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరి చేసి అభివృద్ధి చేసే విధంగా నిధులను మంజూరి చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ను అంబటి మహేందర్ రెడ్డి కోరారు. అదే విధంగా మున్సిపాలిటి పరిధిలో అమీనాపురం గ్రామంలో గత 4 సంవత్సరముల నుండి రేషన్ డీలర్ చేసిన అవకతవకల వలన గ్రామ ప్రజలందరు రేషన్ బియ్యం రాక ఇబ్బంది పడుతున్నారనీ, దీనిపై తగు చర్యలు తీసుకొని ఏప్రిల్ 1, 2025 నుండి సన్న బియ్యం పంపిణి కార్యక్రమం వరకు డీలర్ షిప్ ఉన్న సమస్యలను తొలగించి అమీనాపురం ప్రజలకు బియ్యం అందే విధంగా చూడాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. కాగా తాను ఇచ్చిన వినతి పత్రానికి ఎమ్మెల్యే స్పందించారాని, సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా బ్రహ్మోత్సవాల ముగింపు పూజలు..





కేసముద్రం, మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ కుమార్, రాజ గోపాలచారి,విజయ సారధి ,రాఘవచారి, రత్నమాచార్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం స్వామి వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు, ఐదు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో ఇక్కడ స్వామి వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి దంపతులు బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కేసముద్రం స్టేషన్ కు చెందిన సద్గురు సానిటర్స్ యజమానులు తాల్లపెల్లి రాజు శిరీష్,లు దేవాలయా నికి రంగులు వేయించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కలకోట సుధాకర్ రాజమని దంపతులు,దేవుడికి 100 ఫోటోలు సమర్పించారు. దాతలు నల్ల వీరన్న మహేశ్వరి దంపతులు వీరికి స్వామివారి అనుగ్రహం కలగాలని కోరుతూ ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.

# నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే దేవాదుల ప్రాజెక్టు పూర్తవుతుంది




## పనిచేసేవారిని విమర్శించడం పనిగా పెట్టుకోకండి దరఖాస్తు వచ్చిన 30 రోజుల్లోనే షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెల్లింపులు ఉంటాయి



స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

ధర్మసాగర్ మార్చి 29 (మేజర్ న్యూస్)బీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్వో సదానందం అధ్యక్షతన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన సందర్భంగా కడియం శ్రీహరి ప్రజలనుదేశించి మాట్లాడారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడానికి మరో నాలుగు వేల కోట్లు కేటాయిస్తే రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీరుకు సమస్య ఉండదని కడియం శ్రీహరి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాను భారీ నీటి పారుదల శాఖమంత్రిగా ఉన్న సమయంలో దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేస్తే దేవాదుల దేవునికే ఎరుక అని ఎగతాళి చేసి గోదారినది వద్దకు వెళ్లి పిండ ప్రధానం చేసిన వ్యక్తులు నేడు మా హయాంలో దేవాదుల అయిందని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. తాను 1994- 1999 మధ్యలో తెలుగుదేశం పార్టీలో మంత్రిగా ఉన్నానని అన్నారు. 2001 నుండి 2004 వరకు మంత్రి పదవి చేశానని 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేవాదుల మొదటి దశ పూర్తయిందని తెలిపారు. అనంతరం 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ పార్టీ దేవాదుల ప్రాజెక్టు పై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ పది సంవత్సరాల్లో6000 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసిందని కడియం శ్రీహరి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు దేవాదులపై సవతి తల్లి ప్రేమను చూపెట్టి విధులను కేటాయించకపోవడంతో సాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి అయితే నియోజకవర్గంలోని ఏడు మండలాలతో పాటు ఎగువ ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు అందించగలుగుతామని ఆయన అన్నారు. పనికిమాలిన ,పసలేని, అవగాహన లేని కొంతమంది నాయకులు ప్రవర్తిస్తూ దేవాదుల తీసుకొచ్చామని నీటి విడుదలను మేమే చేయించినట్లుగా అనుకుంటూ ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. మార్చి 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సమక్షంలో దేవాదుల మూడవ దశ ట్రయల్ రన్ నిర్వహించుకుని ఆస్ట్రియా దేశానికి చెందిన ఒక మోటార్నుండి నీటిని విడుదల చేశామని ఆయన తెలిపారు. ఒకటవ దశలో 5 క్యూబిక్ కెపాసిటీ మోటార్లను బిగించగా, రెండవ దశలో ఏడు క్యూబిక్ కెపాసిటీ మోటార్లను బిగించాలని, మూడవ దశన 16.24%అ% మోటార్లను ఎత్తిపోతలకై వినియోగిస్తున్నారని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు సంవత్సరంలోగా పూర్తి చేసి ప్రజలకు అంకితం మూడవ దశ లో బిగించిన మోటార్లు ఒక నెలపాటు పంపిణీ చేయగలిగితే ధర్మసాగర్ రిజర్వాయర్ మత్తడి పడుతుందని ఆయన తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు మొత్తంగా ఏడుసార్లు 3.47 కోట్ల రూపాయల చెక్కులను అందించినట్లు కడియం శ్రీహరి తెలిపారు. ఈ రోజున 14 మందికి 102 చెక్కులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ అందించగా 88 మందికి అను సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మార్వో సదానందం అధ్యక్షత వహించగా ఎంపీడీవో అనిల్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, ఆర్ ఐ లు అనిత, స్పందన లతోపాటు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, చెక్కులు అందించే సమయంలో ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు కలిసి ముఖ్య అతిథితో చెక్కులను అందుకున్నారు.

# పరకాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాబ్ మేళా




దామెర:సూర్య(మేజర్ న్యూస్) ఏప్రిల్ 4వ తేదీ రోజున ఉదయం పదిగంటల నుండి పరకాల లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని కావున దామెర మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత మీ సర్టిఫికెట్ల తో తప్పకుండా జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగాలు పొందాలని జాబ్ మేళా ఒక్క రోజు మాత్రమే ఉంటుందని కావున నిరుద్యోగ యువత అందరూ పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,నిరుద్యోగ యువత దామెర పోలీస్ స్టేషన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్ ఐ కొంక అశోక్ తెలిపారు. వివరాల నమోదులో భాగంగా గ్రామాల వారిగా మీకు సహకరించు పోలీస్ అధికారులను మీరు సంప్రదించగలరని, వారిలోదామెర గ్రామంశ్రీనివాస్ కానిస్టేబుల్ సెల్ నెం.8712544623లాదేళ్ల,వెంకటాపూర్, కొగిల్వాయి, సింగరాజుపల్లి గ్రామాలు రాము హెడ్ కానిస్టేబుల్ 9948792789, పులుకుర్తి,పసరగొండ గ్రామాలుబండిరమేష్ కానిస్టేబుల్ 8328042461, ఒగ్లాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాలు రమేష్8712544311 తక్కల్లపాడు, దమ్మన్నపేట, ఊరుగొండ గ్రామాలు ప్రణయ్ కుమార్ కానిస్టేబుల్ 9133779753,కౌకొండ,సర్వాపూర్ గ్రామాలుఅనిల్ హోమ్ గార్డ్9848873248,రామకృష్ణాపూర్, కంఠత్మకూర్ గ్రామాలు సురేష్ హెడ్ కానిస్టేబుల్8712584040 వీరిని సంప్రదించాలని ఎస్సై కొంక అశోక్ కోరారు

# ప్రభుత్వ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఈవో కళావతి, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది






దేవరుప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను జ్యోతి ప్రజ్వలన చేసి పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎంఈవో కళావతి. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ.. తను చదువుకున్న పాఠశాలకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ తో కలిసి తన వంతుగా సాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని విద్యా వెలకట్టలేనిదని, విద్యకు తోడ్పాటును అందించవలసిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల ఎంఈవో గుంటిపల్లి కళావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండలంలోని పాఠశాలలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం టి, రాజేందర్, దేవరుప్పుల హై స్కూల్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాగి. స్వప్న, ఉపాధ్యాయులు వి. చంద్రశేఖర్, డి. వెంకటేష్, డి శారద, స్కూల్ చైర్మన్ కే మల్లమ్మ, మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కోఆర్డినేటర్ తోడేటి ఆంజనేయులు, గ్రామస్తులు తోటకూరి రామచంద్రు ఉప్పుల ప్రకాష్, ఉప్పుల అనిల్ కుమార్, ఫతేపురం ఫతేపురం శేఖర్, గొడిశాల శ్రీనివాస్, కారుపోతుల యకస్వామి, చిలుకూరి నరసయ్య, పాము యాకయ్య, సురేష్, మహేష్, ఉమేష్ చింతకింది ఎల్లయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న వరి పంట పొలాలు





### అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

### మేకలకు గొర్రెలకు మేతగా మారిన వరి పంట

దేవరుప్పుల మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని పలుగ్రామాల్లో పచ్చని పొలాలు సాగునీరు లేక నెర్రెలు వారుతున్నాయి. యాసంగికి ఎంతో సంతోషంగా రైతులు వరి, మొక్కజొన్న పంటలను సాగుచేశారు. కానీ వేసవికాలం ప్రారంభంలోనే పొలాలు బీటలు వారుతున్నాయి. సాగు నీరు అందక పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి. భూగర్బ జలాలు అడుగంటిపోయి బావులు బోరుమంటున్నాయని సాగు నీరందించాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. పొట్ట దశకు చేరిన సమయంలో నీటి విడుదల లేకపోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే పలువురు రైతులకు చెందిన దాదాపు 100ఎకరాలకు పైబడి పంటలు ఎండిపోయాయి. వరి, మొక్క జొన్నపంటలు నీరందక ఎండిపోతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సాగునీటి సమస్యలు తీర్చాలని ఆయాగ్రామాల రైతులు కోరుతున్నారు. నీళ్లులేక ఎండిపోయిన వరిపంటలు గొర్రెలకు మేకలకు పశువులకు మేతగా మారిపోతున్నాయి. చెక్ డ్యాములు చెరువులు కుంటలలోకి దేవాదుల ఎస్సారెస్పీ నుంచి నీటిని వదలకపోవడంతో దేవరుప్పుల మండల కేంద్రం కొత్తవాడ పరిధిలో వ్యవసాయ బావుల్లో బోర్లలో నీరులేక వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పశువులు, గొర్రెలకు మేతగా వదిలేశారు. కొత్తవాడ శివారులో ఉన్న ఉప్పుల రవి కి చెందిన వరి పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేకపోవడంతో గొర్రెలకు మేతగా వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగునీటిని చెరువుల్లోకి చెక్ డ్యాములలోకి నింపి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.